
ఇచ్ఛాపురం రూరల్: వెలుగు కార్యాలయం వద్ద హర్ ఘర్ తిరంగా సెర్ఫ్ సిబ్బంది మానవహారం


ఇచ్ఛాపురం రూరల్: 200 అడుగుల త్రివర్ణ పతాకంతో చైతన్య ర్యాలీ నిర్వహిస్తున్న ఇన్నేశుపేట పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు


టెక్కలిలో విద్యార్థులతో కలిసి హర్ ఘర్ తిరంగా ర్యాలీ చేస్తున్న బీజేపీ కార్యకర్తలు

స్వాతంత్య్ర సందడి

స్వాతంత్య్ర దినోత్సవాన్ని ఘనంగా జరుపుకోవడానికి అన్నివర్గాలు సిద్ధమయ్యాయి. విద్యార్థులు, స్వచ్ఛందసంస్థలు, ప్రభుత్వ, కార్యాలయాలను గురువారం జరుపుకోనున్న వేడుకల కోసం బుధవారం ముస్తాబు చేశారు. అలాగే హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా ర్యాలీలు, సమావేశం నిర్వహించారు. మూడు రంగుల జెండాలను పట్టుకొని ఊరూరా నిర్వహించిన ర్యాలీలతో సందడి వాతావరణం నెలకుంది. పాఠశాలల గదులను పిల్లలు సుందరంగా అలంకరించారు. అలాగే చాలామంది దేశభక్తులు జాతీయ జెండాలను ఉచితంగా పంచిపెట్టారు. ఇళ్లపై కూడా జెండాలను కట్టారు.

–సాక్షి నెట్ వర్క్


సంతబొమ్మాళి: చిన్నతుంగాంలో 50 అడుగుల జెండాతో ర్యాలీ నిర్వహిస్తున్న సర్పంచ్ గోవిందరావు, ఉపాధ్యాయులు, సచివాలయ సిబ్బంది


టెక్కలి: హర్ ఘర్ తిరంగా ర్యాలీ చేస్తున్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు


కాశీబుగ్గ: ప్రజ్ఞ కళాశాల విద్యార్థుల మానవహారం


టెక్కలి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తరగతి గదిని అలంకరిస్తున్న విద్యార్థులు


కాశీబుగ్గ: జగన్నాథపురంలో ఇంటిపై జాతీయ జెండాను కడుతున్న యువకుడు ప్రసాదరావు


కంచిలిలో జాతీయ జెండాల విక్రయం


కంచిలి: కొల్లూరులో సచివాలయ కార్యదర్శి గురుమూర్తి ఆధ్వర్యంలో ర్యాలీ చేస్తున్న సిబ్బంది


కాశీబుగ్గ: జాతీయ జెండాలను పంచిపెడుతున్న బీజేపీ పట్టణ అధ్యక్షుడు వైశ్యరాజు మోహనరాజు


టెక్కలి బాలికోన్నత పాఠశాలలో తరగతి గదిని అలంకరిస్తున్న విద్యార్థినులు


కాశీబుగ్గ: ఎస్ఎఫ్ఎస్ స్కూల్‌లో నర్సరీ విద్యార్థుల సందడి


కాశీబుగ్గలో గాంధీ విగ్రహానికి పూలమాల వేస్తున్న దేశభక్తులు


కాశీబుగ్గ: జాతీయ జెండాలతో ర్యాలీలో పాల్గొన్న దేశభక్తులు

మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

కాశీబుగ్గ: మాదకద్రవ్యాలకు ప్రతిఒక్కరూ దూరంగా ఉండాలని పలాస ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జె వెంకటలక్ష్మి అన్నారు. నషాముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మాదకద్రవ్యాలు జీవితాలను నాశనం చేస్తున్నాయన్నారు. మాదకద్రవ్యాలకు దూరంగా ఉన్నప్పుడే యువతతో పాటు సమాజం అభివృద్ధి చెందుతోందని అన్నారు. అనంతరం విద్యార్థులు, కళాశాల సిబ్బంది ఆర్టీసీ ఆర్టీసీ కాంప్లెక్స్ వరకూ అవగాహన ర్యాలీ చేపట్టారు.. మానవహారంగా ఏర్పడి నషాముక్త్ భారత్ అభియాన్ ప్రతిజ్ఞ చేశారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఎల్.గణపతిరావు, ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ పి.మధు పాల్గొన్నారు.

క్లుప్తంగా

కోడిగుడ్డుపై జాతీయ నాయకుల చిత్రాలు


కోడిగుడ్లపై గాంధీ, ఇండియా చిత్రాలు


కోడిగుడ్లపై దేశ నాయకుల చిత్రాలతో రవిబాబు

ఇచ్ఛాపురం రూరల్: స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా కోడిగుడ్డుపై గాంధీ, భగత్ సింగ్, భారత దేశం చిత్రపటాలను గీచి దేశాభిమానం చాటుకున్నాడు కేశుపురం గ్రామానికి చెందిన సచివాలయం ఉద్యోగి కొప్పల రవిబాబు. ఈయన కుసుంపురం పంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తున్నారు. స్వతాహాగా చిత్రకారుడైన ఈన కోడిగుడ్లపై చిత్రాలను గీచి దేశాభిమానాన్ని చాటుకున్నారు.

టెక్కలి రూరల్ సీఐగా శ్రీనివాసరావు


ఎస్పీ మహేశ్వరరెడ్డికి మొక్కను అందజేస్తున్న సీఐ శ్రీనివాసరావు

టెక్కలి రూరల్: టెక్కలి పోలీస్ స్టేషన్ పరిధి రూరల్ సీఐగా కె.శ్రీనివాసరావు బుధవారం విధుల్లో చేరారు. ఈయన గతంలో విశాఖపట్నం ఇంటెలిజెన్స్‌లో సీఐగా విధులు నిర్వహిస్తూ బదిలీపై ఇక్కడకు వచ్చారు. బాధ్యతలు చేపట్టిన అనంతరం టెక్కలి డీఎస్పీ బాలచంద్రారెడ్డిని సీఐ మర్యాదపూర్వకంగా కలిశారు. అలాగే జిల్లా ఎస్పీ కె.వి.మహేశ్వర రెడ్డిని మర్యాదపూర్వకంగా శ్రీకాకుళంలోని తన కార్యాలయంలో కలిశారు.

వందరోజుల పని ప్రణాళికలు సిద్ధం చేయండి


మాట్లాడుతున్న ఎంపీడీవో సూర్యనారాయణ

కవిటి: ప్రభుత్వ ఆదేశాల మేరకు 2024–25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి 100 రోజుల పని ప్రణాళికలను అన్ని మండల శాఖల అధికారులు సత్వరమే సిద్ధం చేయాలని ఎంపీడీఓ పైల సూర్యనారాయణ అన్నారు. ఎంపీడీవోగా బుధవారం విధుల్లో చేరిన ఆయన పంచాయతీరాజ్, ఆర్డబ్ల్యూఎస్, హౌసింగ్‌శాఖల అధికారులు, సచివాలయాల ఇంజినీరింగ్‌అసిస్టెంట్లతో సమావేశం నిర్వహించారు. హౌసింగ్‌శాఖకు సంబంధించి రోజుకు ఏడు ఇళ్లు చొప్పున వారానికి 49 ఇళ్లు వంతున 100 రోజుల్లో 677 ఇళ్లు ప్రస్తుతం ఉన్న స్థితినుంచి ఉన్నత స్థితి నిర్మాణాన్ని చేపట్టేవిధంగా పనులు పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్ధారించుకున్నామని హౌసింగ్ ఏఈ తుమరాడ సాయికిరణ్ తెలిపారు. అర్డబ్ల్యూఎస్‌శాఖకు సంబంధించి జల్‌జీవన్‌మిషన్ కార్యక్రమంలో భాగంగా ఇద్దివానిపాలెం, ఖాజూరు గ్రామాల్లో 415 ట్యాప్ పాయింట్లు ఏర్పాటు లక్ష్యంగా నిర్ణయించుకున్నామని ఆర్డబ్ల్యూఎస్ ఇంజినీర్ మోహనరావు తెలిపారు. పంచాయతీరాజ్ శాఖకు సంబంధించి సచివాలయాల నిర్మాణాలను నిధుల లభ్యత అనుసరించి త్వరితగతిన పూర్తి చేసేందుకు కృషి చేస్తామని ఇంజినీర్ ప్రవీణ్ తెలిపారు. ఈఓపీఆర్డీ శివాజీపాణిగ్రాహి, ఏవో కె.శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

కేజీబీవీలో మౌలిక వసతులు కల్పించాలి

● జూనియర్ సివిల్ జడ్జి ప్రసన్నలత


విద్యార్థినులకు చట్టాలపై అవగాహన కల్పిస్తున్న జడ్జి ప్రసన్నలత

కోటబొమ్మాళి: కోటబొమ్మాళి కస్తూర్బా గాంధీ విద్యాలయంలో విద్యార్థినులకు మెరుగైన మౌలిక వసతులు కల్పించాలని జూనియర్ సివిల్ జడ్జి బి.ఎం.ఆర్.ప్రసన్నలత ఆదేశించారు. కేజీబీవీని బుధవారం సందర్శించారు. వంటశాల, మరుగుదొడ్లు, స్నానపు, తరగతి గదులు, ల్యాబ్‌ను పరిశీలించారు. మరుగుదొడ్ల నిర్వహణపై అసంతృప్తి వ్యక్తం చేశారు. వెంటనే సెప్టిక్‌ట్యాంకు, పైప్ లైన్ మరమ్మతులు చేపట్టాలని, వసతి సౌకర్యాలు మెరుగుపరిచేందుకు కావలిసిన ఎస్టిమేషన్ కాపీలను తనకు అందజేయాలన్నారు. వాటిని ఉన్నతాధికాలకు పంపించి నిధులు మంజూరు చేయిస్తామని ప్రిన్సిపాల్ కె.లక్ష్మీప్రశాంతిని ఆదేశించారు. అనంతరం విద్యార్థులతో న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించి చట్టాలపై అవగాహన కల్పించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లఖినేని శ్రీనివాసులు, ప్రిన్సిపాల్ కె.లక్ష్మీప్రశాంతి, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

చదువుకు సహకరిద్దాం

ఇచ్ఛాపురం రూరల్: బడికి దూరమైన వారు మరల చదువును కొనసాగించేందుకు ప్రయత్నం చేద్దామని ఎంఈవో కురమాన అప్పారావు అన్నారు. స్థానిక వెలుగు కార్యాలయంలో గ్రామ సచివాలయాల వెల్ఫేర్ అసిస్టెంట్‌లు, వార్డ్ ఎడ్యుకేషన్ కార్యదర్శులతో బుధవారం నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠం ద్వారా దూర విద్యా విధానంలో పదో తరగతితో పాటు ఇంటర్మీడియెట్ చదువుకునేందుకు అవకాశం కల్పిస్తున్న నేపథ్యంలో అర్హులైన వారికి సరళమైన సార్వత్రిక విద్యా విధానం ద్వారా చదువు చెప్పడం జరుగుతుందన్నారు. పాఠశాలల పరిధిలో ఉండే యువతీ, యువకులకు అవగాహన కల్పించాలని అన్నారు. ప్రస్తుతం 2024–25 సంవత్సరానికి అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని చెప్పారు. సమావేశంలో ఓపెన్ స్కూల్ కో–ఆర్డినేటర్ ఎస్.విశ్వనాధం, వెలుగు ఏపీఎం ప్రసాదరావు, మెప్మా సీఓ బాలరాజు ఉన్నారు.

రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించాలి

● ఎంపీపీ కడియాల పద్మ

కవిటి: రోగులకు మెరుగైన వైద్య సేవలందించడమే లక్ష్యంగా వైద్యాధికారులు, క్షేత్రస్థాయి, ఆస్పత్రి సిబ్బంది చిత్తశుద్ధితో విధులు నిర్వహించాలని కవిటి ఎంపీపీ కడియాల పద్మ అన్నారు. మాణిక్యపురం పీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ సమావేశం బుధవారం ఆమె అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా గ్రామపెద్దల సమక్షంలో ఆస్పత్రిలో సౌకర్యాలపై ఆరాతీశారు. రోగులను అడిగి పలు విషయాలు తెలుసుకున్నారు. ఆస్పత్రి బ్యాంక్ అకౌంట్‌లో రూ.83 వేలు మిగులు నిధులు ఉన్నట్టు సిబ్బంది ఎంపీపీ దృష్టికి తెచ్చారు. వీటితో బెడ్లు, పారిశుధ్య సామగ్రి కొనుగోలు చేయాలని తీర్మానించారు. సర్పంచ్ లలితా సాహూ, ఉపసర్పంచ్ దేవరాజ్‌సాహూ, వైద్యాధికారులు కె.ధనలక్ష్మి, ఎం.భాస్కర్ పాల్గొన్నారు.

సంక్షిప్తంగా...

పాఠశాల ఆవరణలో పారిశుద్ధ్య పనులు

వజ్రపుకొత్తూరు: పరిశుభ్రతతోనే వ్యాధులు దూరం చేయవచ్చునని పీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ మాజీ చైర్మన్ పుచ్చ ఈశ్వరరావు అన్నారు. గోవిందపురంలోని ప్రాథమిక పాఠశాల ఆవరణలో పేరుకుపోయిన ముళ్లపొదలను జేసీబీతో తొలగించి పారిశుద్ధ్య పనులు చేపట్టారు. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాలలో రెండో విడత అడ్మిషన్లు

టెక్కలి: టెక్కలి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రెండో విడత అడ్మిషన్లు చేపడుతున్నట్లు ప్రిన్సిపాల్ టి.గోవిందమ్మ తెలిపారు. ఈ మేరకు బుధవారం ఓ ప్రకటన విడుదల చేశారు. గతలో సీట్లు రాని విద్యార్థులు, కొత్తగా దరఖాస్తులు చేసుకోవాలనుకునే వారు ఈ నెల 22వ తేదీలో గా కళాశాలను సంప్రదించాలన్నారు. ఆసక్తి ఉన్న ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

వైఎస్సార్‌సీపీ కార్యాలయం వద్ద స్వాతంత్య్ర వేడుకలు

కాశీబుగ్గ: పలాసలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయం వద్ద గురువారం ఉదయం 8.30 గంటలకు స్వాతంత్య్ర వేడుకలు నిర్వహించనున్నారు. మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు, పార్టీ శ్రేణులు పాల్గొంటారు.

ఎంపీడీవో బాధ్యతలు స్వీకరణ

సోంపేట: మండలాభివృద్ధి అధికారిగా బెందాళం వెంకటరమణ బుధవారం బాధ్యతలు చేపట్టారు. విజయనగరం జిల్లా నుంచి బదిలీపై ఇక్కడకు వచ్చారు. ప్రస్తుతం ఎంపీడీవోగా విధులు నిర్వహిస్తున్న కె.రామారావు బదిలీపై వెళ్లారు. విధుల్లో చేరిన వెంకటరమణకు మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు అభినందనలు తెలియజేశారు.

‘అగ్నికులక్షత్రియులకు రాజకీయ ప్రాధాన్యం’

కవిటి: సామాజికసేవలో ఆదర్శంగా నిలుస్తున్న అగ్నికుల క్షత్రియ సామాజిక వర్గానికి రాజకీయ ప్రాధాన్యత కల్పించేందుకు కృషిచేస్తానని ఇచ్ఛాపురం ఎమ్మెల్యే డాక్టర్ బెందాళం అశోక్ అన్నారు. కవిటిలో బుధవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అగ్నికులక్షత్రియ నాయకులు సన్మానించి అభినందించారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన అగ్నికుల క్షత్రియ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

వివాహిత అదృశ్యంపై ఫిర్యాదు


షేక్ కుమారి

కాశీబుగ్గ: పలాస–కాశీబుగ్గ మున్సిపాలిటీ రీండో వార్డు సాయిబుల కాలనీకి చెందిన వివాహిత షేక్ కుమారి అదృశ్యమైంది కుటుంబీకులు ఫిర్యాదు చేసినట్టు పోలీసులు బుధవారం తెలిపారు. ఈ మేరకు కేసునమోదు చేశామన్నారు. ఈమెకు మతిస్థిమితం సరిగ్గా లేదని.. ఆచూకీ తెలిసిన వారు 97046 66402 నంబర్‌కు తెలియజేయాలని కోరారు.

రోగికి ఆర్థిక సాయం

కంచిలి: మండల కేంద్రంలోని బలియాపుట్టుగ కాలనీలో నివాసం ఉంటున్న బదకల చిరంజీవి కొన్నాళ్లుగా పక్షవాతంతో బాధపడుతున్నాడు. పేద కుటుంబానికి చెందిన ఈ వ్యక్తికి ఉద్దానం సేవాసమితి సభ్యులు రూ.10 వేలు ఆర్థిక సాయాన్ని బుధవారం అందజేశారు. కార్యక్రమంలో సేవాసమితి బుడ్డెపు కామేష్‌రెడ్డి, మురళీ పట్నాయక్, కాయ రాము, జలసూత్ర కామేషు, శ్రీను, బాలు, వేణు ఉన్నారు.

శ్రావణలక్ష్మిగా కొత్తమ్మతల్లి


శ్రావణలక్ష్మి అవతారంలో కొత్తమ్మతల్లి

కోటబొమ్మాళి: శ్రావణమాసంలో శ్రావణ శుక్రవారం, రాఖీపౌర్ణమి ముందు వచ్చే గురువారం సందర్భంగా కోటబొమ్మాళిలోని కొత్తమ్మ తల్లికి పలు రకాల గాజులతో శ్రావణ లక్ష్మిగా బుధవారం అలంకరించారు. ఆలయ ఈవో వాచకచర్ల రాధాకృష్ణ ఆధ్వర్యంలో ఆలయ పూజారి కమ్మకట్టు రాజేష్ అమ్మవారికి గాజులతో అలంకరణ చేశారు. గురువారం శ్రావణ లక్ష్మిగా అమ్మవారు భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు.